# సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

ఓమ్ సౌభాగ్యలక్ష్మీ ఉపనిషత్తు ఋగ్వేదాన్తర్గతమైన ఉపనిషత్తులలో ఒకటి. అత్యుత్తమమైన సౌభాగ్యమును పొందగోరు వారికి అవసరమైన జ్ఞానం ఈ ఉపనిషత్తులలో ఉపదేశింపబడుతుంది. ఈ ఉపనిషత్తు మూడు ఖండములుగా ఉన్నది. ''**వాఙ్మే మనసి ప్రతిష్ఠితా**'' అను శాంతి మంత్రంతో మొదలయ్యే మొదటి ఖండములో సౌభాగ్యలక్ష్మీ విద్యను గూర్చి తెలుపమని దేవతలు ఆదినారాయణని ప్రార్థించుట, ఆయన వారికి ఈ ఉపాసనను చేయు క్రమమును తెలుపుట మొదలైన విషయాలు నిబద్ధమై ఉన్నాయి.

**రెండవ ఖండము** – సౌభాగ్యలక్ష్మీ ఉపనిషత్తులలోని రెండవఖండమునందు తురీయ మాయ చేత నిర్దేశింపబడినటువంటి సౌభాగ్యప్రధాత్రి అయిన లక్ష్మీతత్వాన్ని తెలుపమని దేవతలు నారాయణుని కోరుట, ఆ మేరకు నారాయణుడు వారికి లక్ష్మీ విద్యను తెలుసుకోగోరు ఉత్తమాధికారులు యోగజ్ఞానాన్ని, జ్ఞానయోగాన్ని సాధించు విధానాన్ని, శరీరమందుండు మూడుగ్రంధులు వాటి నుండి నాదం యొక్క ఉత్పత్తి మొదలగు విషయములను వివరించుటనూ మనం తెలుసుకోవచ్చు.

**మూడవ ఖండము** – ఈ సౌభాగ్యలక్ష్మీ ఉపనిషత్తులలోని మూడవ ఖండములో, రెండవఖండంలో నారాయణుడు దేవతల కోరిక మేరకు తురియమాయా రూపిని అయిన లక్ష్మీదేవి తత్వాన్ని తెలుపుటలో భాగంగా మొదలైన, ఉపాసకుని సాధనలో ప్రముఖమైన అష్టాంగ యోగములోని సమాధి లక్షణాన్ని ఈ ఉపనిషత్తులలో చివరిది

మూడవది అయిన ఈ ఖండములో మనం గమనించవచ్చును. ఆధార చక్రం యొక్క వర్ణనలో ఈ మూడవ ఖండం మొదలై ఫలశృతి మరియు **"ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా"** అను శాంతి పాఠంతో మూడవ ఖండం మరియు ఉపనిషత్తు పూర్తి అవుతుంది.

**మొదటి ఖండం విషయములు** – సౌభాగ్యలక్ష్మీ తత్వాన్ని దేవతలకు వివరిస్తూ నారాయణుడు ఉపాసన చేయు విధానాన్ని ఉపదేశిస్తూ మొదటిగా లక్ష్మీ ధ్యానాన్ని, శ్రీ సూక్తానికి ద్రష్టలైన మహర్షులను, సూక్తంలోని ఆయా రుక్కులకుగాను గాయత్రి మొదలైన ఛందస్సులను, అంగన్యాస కరన్యాసములను, లక్ష్మీచక్రం, లక్ష్మీయంత్ర లేఖనం అందు శ్రీసూక్త ఋక్కులతో ఆవాహనాది షోడశ ఉపచార పూజ, సౌభాగ్య లక్ష్మీదేవి యొక్క ఏకాక్షరి మంత్రమును, 16 వేల సంఖ్యతో జపించు విధానము, ఏకాక్షరి చక్ర నిర్మాణము, చతురస్ర సౌభాగ్యలక్ష్మీ పీఠ నిర్మాణము, పీఠయందు ఆవాహితమైన సౌభాగ్యలక్ష్మీదేవి యొక్క ఏకాక్షర మంత్రము యొక్క జపాన్ని 12 లక్షల సార్లు చేయుట, లక్ష్మీయంత్ర విశేషాలు వాటి జప లక్షణములు తెలుపబడ్డాయి.

**రెండవ ఖండము విషయములు**– ఉపనిషత్తులలోని ఈ రెండవ ఖండములో ఉపాసకునికి సంబంధించిన యోగాభ్యాసము లోతుగా వర్ణింపబడినది. యోగి లక్షణము నిద్రాహారాలను మితముగా గైకొనుట. గ్రంధిత్రయంభేదము, నాదావిర్భావము, ముఖము, అపానము, అంగుష్ఠాది అంగుళీ బంధనము, కరతల బంధము మొదలైన షడంగాలతో వాయువుని బంధించు విధానము, కన్నులు చెవులు మరియు నాసికలతో ప్రణవోపాసన ద్వారా బహువిధములైనటువంటి ధ్యాన ప్రక్రియలతో అధిష్టాన దేవతను మనోనేత్రముతో చూచుట. చెవులు, ముఖము, కన్నులను మూసియే యోగాభ్యాసము చేయుట ద్వారా శుద్ధసుషుమ్నా నాడి మార్గంలో నిర్మలమైన నాదధ్వనిని వినుట, పద్మాసనం మొదలైన యోగాసనముల స్థితిలో దృఢంగా ఉండి విష్ణు గ్రంధిని భేదించి పరమానందమును పొందుట, ఆశ్రమంలో భేరీ

శబ్దమును, మర్దలధ్వనిని వినుట, అఖండబ్రహ్మాకారవృత్తిని తెలుసుకొనుట, నిర్వికల్పభావాన్ని పొందుట, సమాధి స్థితిని తెలియుట మొదలైన విషయములు వివరింపబడుచున్నాయి.

**మూడవ ఖండము విషయములు** – మొదటి రెండు ఖండములలో సౌభాగ్యలక్ష్మీదేవికి చెందిన మంత్ర విశేషాలను, వాటి దేవతా ఋషి ఛందస్సులను, వాటితో అమ్మవారి ఆవాహనాది ఉపచారములు, జప సంఖ్య, శ్రీచక్ర మండల రచన, శ్రీపీఠ రచన, అందు అమ్మవారి ఆరాధన, మంత్ర సాధనలో భాగంగా చేయవలసిన యోగాభ్యాసములు, అందులో భాగంగా వాటితో గాలిని నోటితో గాలిని తీసుకొని అపానాది షట్ ఇంద్రియముల బంధనం ద్వారా ఆ వాయువును దేహమంతటా నింపి విచిత్రమైన నాదధ్వనిని ఉత్పత్తిచేసి, శూన్య, అతిశూన్య, మహాశూన్యాలను, యోగ విన్యాసముల వలన పూరించి, విష్ణుగ్రంధిని భేదించి, భేరీ మర్దల ధ్వనులను పుట్టించుట, అఖండ బ్రహ్మాకార వృత్తిని దర్శించుట, నిర్వికల్ప భావనను పొంది, అహంభావాన్ని విడిచి, పలు విధాల సమాధి లక్షణాలను సాధించి, జీవాత్మ పరమాత్మల యొక్క సమత్వాన్ని ఎరిగి, నిరామయమైన శుద్ధ శూన్యాన్ని తెలుసుకొని, కృతకృత్యుడై అమృత తత్వాన్ని పొందు విధానములను చెప్పుట జరిగినది.

ఇక ఈ మూడవఖండము నందు ఉపాసకుడు పూర్వం సాధించిన సమాధిస్థితి యొక్క పక్వత వలన నిశ్చలమైన శరీరాన్ని కలిగిన సాధకుడు తన మనసు ఎక్కడెక్కడికి పయనిస్తుందో పరబ్రహ్మాన్ని చూడగలుగుట, దేవతలు నారాయణుని నవచక్రముల గురించి తెలుపమని కోరుట, ఆయన క్రమంగా ఆధార, స్వాధిష్ఠాన, నాభి, మణిపూర, కంఠ,తాలు, భ్రూ, ఆజ్ఞా మరియు ఆకాశ చక్రాల లక్షణాలను వాటి మధ్య ఉండే అంతఃచక్రాలను, నాడులను, పీఠాలను, వాటి సాధన వల్ల కలిగే ఫలితాలను వివరించుట జరిగినది. చివరిగా పలశృతిలో భాగంగా ఎవరు నిత్యమూ సౌభాగ్య లక్ష్మీ

ఉపనిషత్తును అధ్యయనం చేస్తారో వారు అగ్నిపునీతులు, వాయుపునీతులు అవుతారని సకల ధనధాన్యసత్పుత్రకళత్రదాసిదాస జనపశుగజతురగ క్షేత్రాధిపతులు అవుతారనీ, జన్మాంతమున మరుజన్మ లేక సద్గతులను పొందెదరనీ వివరించుట జరిగినది. సంక్షేపంగా ఇది సౌభాగ్యలక్ష్మీ ఉపనిషత్తు యొక్క సారాంశము.

**స్వస్తి**

# సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్ (ఋగ్వేదీయా)

శ్లో. సౌభాగ్యలక్ష్మీకైవల్యవిద్యావేద్యసుఖాకృతి ।
త్రిపాన్నారాయణానందరామచంద్రపదం భజే ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి
వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్
సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి । తన్మామవతు
తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్ ప్రారంభః**

**సౌభాగ్యలక్ష్మీవిద్యాజిజ్ఞాసా**

**హరిః ఓం**

అథ భగవంతం దేవా ఊచుర్హే భగవన్నః కథయ సౌభాగ్యలక్ష్మీవిద్యాం । తథేత్యవోచద్భగవానాదినారాయణః సర్వే దేవా యూయం సావధానమనసో భూత్వా శృణుత తురీయరూపాం తురీయాతీతాన్ సర్వోత్కటాం సర్వమంత్రాసనగతాం పీఠోపపీఠదేవతాపరివృతాం చతుర్భుజాం శ్రియం హిరణ్యవర్ణామితి పంచదశర్గ్భిర్ధ్యాయేత్ । అథ పంచదశ ఋగాత్మకస్య శ్రీసూక్తస్యానందకర్దమచిక్లీతేందిరాసుతా ఋషయః । శ్రీః రిష్యాద్యా ఋచః చతుర్దశానామృచామానందా ఋషయః । హిరణ్యవర్ణాద్యాద్యత్రయస్యానుష్టుప్ ఛందః । కాంసోస్మీత్యస్య బృహతీ ఛందః । తదన్యయోర్ద్వయోస్త్రిష్టుప్ । పునరష్టకస్యానుష్టుప్ । శేషస్య ప్రస్తారపంక్తిః । శ్యగ్నిర్దేవతా । హిరణ్యవర్ణామితి బీజం । కాంసోఽస్మీతి శక్తిః । హిరణ్మయా చంద్రా  రజతస్రజా హిరణ్యా హిరణ్యవర్ణేతి ప్రణవాదినమోంతైశ్చతుర్థ్యంతైరంగన్యాసః । అథ

వక్త్రత్రయైరంగన్యాసః । మస్తకలోచనాశ్రుఘ్రాణవదనకంఠబాహుద్వయ హృదయనాభిగుహ్యపాయూరుజానుజంఘేషు శ్రీసూక్తైరేవ క్రమశో న్యసేత్ । అరుణకమలసంస్థా తద్రజఃపుంజవర్ణా కరకమలధృతేష్టాఽభీతియుగ్మాంబుజా చ । మణికటకవిచిత్రాలంకృతాకల్పజాలైః సకలభువనమాతా సంతతం శ్రీః శ్రియై నమః ॥ ॥ 1 ॥

## సౌభాగ్యలక్ష్మీచక్రం

తత్పీఠకర్ణికాయాం ససాధ్యం శ్రీబీజం । వస్వాదిత్యకలాపద్మేషు శ్రీసూక్తగతార్ధార్ధర్చా తద్బహిర్యః శుచిరితి మాతృకయా చ శ్రియం యంత్రాంగదశకం చ విలిఖ్య శ్రియమావాహయేత్ । అంగైః ప్రథమా వృత్తిః । పద్మాదిభిర్ద్వితీయా । లోకేశైస్తృతీయా । తదాయుధైస్తురీయా వృతిర్భవతి । శ్రీసూక్తైరావాహనాది । షోడశసహస్రజపః ॥

## ఏకాక్షరీమంత్రస్య ఋష్యాది

సౌభాగ్యరమైకాక్షర్యా భృగునిచృద్గాయత్రీ । శ్రియ ఋష్యాదయః । శమితి బీజశక్తిః । శ్రీమిత్యాది షడంగం । భూయాద్భూయో ద్విపద్మాభయవరదకరా తప్తకార్తస్వరాభా శుభ్రాభ్రాభేభయుగ్మద్వయకరధృతకుంభాద్భిరాసిచ్యమానా । రక్తౌఘాబద్ధమౌలిః విమలతరదుకూలార్తవాలేపనాఢ్యా పద్మాక్షీ పద్మనాభోరసి కృతవసతిః పద్మగా శ్రీః శ్రియై నమః ॥ ॥ 1 ॥

## ఏకాక్షరీచక్రం

తత్పీఠం । అష్టపత్రం వృత్తత్రయం ద్వాదశరాశిఖండం చతురస్రం రమాపీఠం భవతి । కర్ణికాయాం ససాధ్యం శ్రీబీజం । విభూతిరున్నతిః కాంతిః సృష్టిః కీర్తిః సన్నతిర్వ్యుష్టిః సత్కృష్టిర్ ఋద్ధిరితి ప్రణవాదినమోం

త్రైశ్చతుర్థ్యంత్రైర్నవశక్తిం యజేత్ । అంగే ప్రథమా వృతిః । వాసుదేవాభిర్ద్వితీయా । బాలాక్యాదిభిస్తృతీయా । ఇంద్రాదిభిశ్చతుర్థీ భవతి । ద్వాదశలక్షజపః ॥

## లక్ష్మీమంత్రవిశేషాః

శ్రీలక్ష్మీర్వరదా విష్ణుపత్నీ వసుప్రదా హిరణ్యరూపా స్వర్ణమాలినీ
రజతస్రజా స్వర్ణప్రభా స్వర్ణప్రాకారా పద్మవాసినీ పద్మహస్తా
పద్మప్రియా ముక్తాలంకారా చంద్రసూర్యా బిల్వప్రియా ఈశ్వరీ
భుక్తిర్ముక్తిర్విభూతిర్ ఋద్ధిః సమృద్ధిః కృష్టిః పుష్టిర్ధనదా ధనేశ్వరీ
శ్రద్ధా భోగినీ భోగదా సావిత్రీ ధాత్రీ విధాత్రీత్యాదిప్రణవాదినమోంతాశ్చతుర్థ్యంతా
మంత్రాః । ఏకాక్షరవదంగాదిపీఠం । లక్షజపః । దశాంశం తర్పణం ।
దశాంశం హవనం । ద్విజతృప్తిః । నిష్కామానామేవ శ్రీవిద్యాసిద్ధిః ।
న కదాపి సకామానామితి ॥ ॥ 1 ॥

## ద్వితీయః ఖండః

## ఉత్తమాధికారిణాం జ్ఞానయోగః

అథ హైనం దేవా ఊచుస్తురీయయా మాయయా నిర్దిష్టం
తత్త్వం బ్రూహీతి । తథేతి స హోవాచ ।
యోగేన యోగో జ్ఞాతవ్యో యోగో యోగాత్ప్రవర్ధతే ।
యోఽప్రమత్తస్తు యోగేన స యోగీ రమతే చిరమ్ ॥ ॥ 1 ॥

సమాపయ్య నిద్రాం సుజీర్ణేఽల్పభోజీ శ్రమత్యాజ్యబాధే వివిక్తే ప్రదేశే ।
సదా శీతనిస్తృష్ణ ఏష ప్రయత్నోఽథ వా ప్రాణరోధో నిజాభ్యాసమార్గాత్ ॥ ॥ 2 ॥

వక్త్రేణాపూర్య వాయుం హుతవలనిలయేఽపానమాకృష్య ధృత్వా
స్వాంగుష్ఠాద్యంగులీభిర్వరకరతలయోః షడ్భిరేవం నిరుధ్య ।

శ్రోత్రే నేత్రే చ నాసాపుటయుగలమథోఽనేన మార్గేణ సమ్యక్
పశ్యంతి ప్రత్యయాంశం ప్రణవబహువిధధ్యానసంలీనచిత్తాః ॥ ॥ 3 ॥

## నాదావిర్భావపూర్వకో గ్రంథిత్రయభేదః

శ్రవణముఖనయననాసానిరోధనేనైవ కర్తవ్యం ।
శుద్ధసుషుమ్నాసరణౌ స్ఫుటమమలం శ్రూయతే నాదః ॥ ॥ 4 ॥

విచిత్రఘోషసంయుక్తానాహతే శ్రూయతే ధ్వనిః ।
దివ్యదేహశ్చ తేజస్వీ దివ్యగంధోఽప్యరోగవాన్ ॥ ॥ 5 ॥

సంపూర్ణహృదయః శూన్యే త్వారంభే యోగవాన్భవేత్ ।
ద్వితీయా విఘటీకృత్య వాయుర్భవతి మధ్యగః ॥ ॥ 6 ॥

దృఢాసనో భవేద్యోగీ పద్మాద్యాసనసంస్థితః ।
విష్ణుగ్రంథేస్తతో భేదాత్పరమానందసంభవః ॥ ॥ 7 ॥

అతిశూన్యో విమర్దశ్చ భేరీశబ్దస్తతో భవేత్ ।
తృతీయాం యత్నతో భిత్త్వా నినాదో మర్దనధ్వనిః ॥ ॥ 8 ॥

## అఖండబ్రహ్మాకారవృత్తిః

మహాశూన్యం తతో యాతి సర్వసిద్ధిసమాశ్రయం ।
చిత్తానందం తతో భిత్త్వా సర్వపీఠగతానిలః ॥ ॥ 9 ॥

నిష్పత్తౌ వైష్ణవః శబ్దః క్వణతీతి క్వణో భవేత్ ।
ఏకీభూతం తదా చిత్తం సనకాదిమునీడితమ్ ॥ ॥ 10 ॥

అంతేఽనంతం సమారోప్య ఖండేఽఖండం సమర్పయన్ ।
భూమానం ప్రకృతిం ధ్యాత్వా కృతకృత్యోఽమృతో భవేత్ ॥ ॥ 11 ॥

## నిర్వికల్పభావః

యోగేన యోగం సంరోధ్య భావం భావేన చాంజసా ।
నిర్వికల్పం పరం తత్త్వం సదా భూత్వా పరం భవేత్ ॥ ॥ 12 ॥

అహంభావం పరిత్యజ్య జగద్భావమనీదృశం ।
నిర్వికల్పే స్థితో విద్వాన్భూయో నాప్యనుశోచతి ॥ ॥ 13 ॥

సలిలే సైంధావం యద్వత్సామ్యం భవతి యోగతః ।
తథాత్మమనసోరైక్యం సమాధిరభిధీయతే ॥ ॥ 14 ॥

యదా సంక్షీయతే ప్రాణో మానసం చ ప్రలీయతే ।
తదా సమరసత్వం యత్సమాధిరభిధీయతే ॥ ॥ 15 ॥

యత్సమత్వం తయోరత్ర జీవాత్మపరమాత్మనోః ।
సమస్తనష్టసంకల్పః సమాధిరభిధీయతే ॥ ॥ 16 ॥

ప్రభాశూన్యం మనః శూన్యం బుద్ధిశూన్యం నిరామయం ।
సర్వశూన్యం నిరాభాసం సమాధిరభిధీయతే ॥ ॥ 17 ॥

## తృతీయ ఖండః

## ఆధారచకం

స్వయముచ్చలితే దేహే దేహీ నిత్యసమాధినా ।
నిశ్చలం తం విజానీయాత్సమాధిరభిధీయతే ॥ ॥ 18 ॥

యత్రయత్ర మనో యాతి తత్రతత్ర పరం పదం ।
తత్రతత్ర పరం బ్రహ్మ సర్వత్ర సమవస్థితమ్ ॥ ॥ 19 ॥ ఇతి ॥ ॥ 2 ॥

అథ హైనం దేవా ఊచుర్నవచక్రవివేకమనుబ్రూహీతి । తథేతి స
హోవాచ ఆధారే బ్రహ్మచక్రం త్రిరావృత్తం భగమండలాకారం ।
తత్ర మూలకందే శక్తిః పావకాకారం ధ్యాయేత్ । తత్రైవ
కామరూపపీఠం సర్వకామప్రదం భవతి । ఇత్యాధారచక్రం ।
ద్వితీయం స్వాధిష్ఠానచక్రం షడ్దలం । తన్మధ్యే పశ్చిమాభిముఖం లింగం
ప్రవాలాంకురసదృశం ధ్యాయేత్ । తత్రైవోడ్యాణపీఠం జగదాకర్షణసిద్ధిదం
భవతి । తృతీయం నాభిచక్రం పంచావర్తం సర్పకుటిలాకారం । తన్మధ్యే
కుండలినీం బాలార్కకోటిప్రభాం (తడిత్ప్రభాం) తనుమధ్యాం ధ్యాయేత్ ।
సామర్థ్యశక్తిః సర్వసిద్ధిప్రదా భవతి । మణిపూరచక్రం హృదయచక్రం ।
అష్టదలమధోముఖం । తన్మధ్యే జ్యోతిర్మయలింగాకారం ధ్యాయేత్ ।
సైవ హంసకలా సర్వప్రియా సర్వలోకవశ్యకరీ భవతి । కంఠచక్రం
చతురంగులం । తత్ర వామే ఇడా చంద్రనాడీ దక్షిణే పింగలా
సూర్యనాడీ తన్మధ్యే సుషుమ్నాం శ్వేతవర్ణాం ధ్యాయేత్ । య ఏవం
వేదానాహతా సిద్ధిదా భవతి । తాలుచక్రం । తత్రామృతధారాప్రవాహః ।
ఘంటికాలింగమూలచక్రరంధ్రే రాజదంతావలంబినీవివరం
దశద్వాదశారం । తత్ర శూన్యం ధ్యాయేత్ । చిత్తలయో భవతి ।
సప్తమం భ్రూచక్రమంగుష్ఠమాత్రం । తత్ర జ్ఞాననేత్రం దీపశిఖాకారం
ధ్యాయేత్ । తదేవ కపాలకందవాక్సిద్ధిదం భవతి । ఆజ్ఞాచక్రమష్టమం ।
బ్రహ్మరంధ్రం నిర్వాణచక్రం । తత్ర సూచికాగృహేతరం ధూమ్రశిఖాకారం
ధ్యాయేత్ । తత్ర జాలంధరపీఠం మోక్షప్రదం భవతీతి పరబ్రహ్మచక్రం ।
నవమమాకాశచక్రం । తత్ర షోడశదలపద్మమూర్ధ్వముఖం
తన్మధ్యకర్ణికాత్రికూటాకారం । తన్మధ్యే ఊర్ధ్వశక్తిః । తాం పశ్యంధ్యాయేత్ ।
తత్రైవ పూర్ణగిరిపీఠం సర్వేచ్ఛాసిద్ధిసాధనం భవతి । సౌభాగ్యలక్ష్మ్యుపనిషదం

నిత్యమధీతే సోఽగ్నిపూతో భవతి । స వాయుపూతో భవతి । స సకలధనధాన్యసత్పుత్రకలత్రహయభూగజపశుమహిషీదాసీదాసయోగజ్ఞానవాన్ భవతి । న స పునరావర్తతే న స పునరావర్తత ॥

**ఇత్యుపనిషత్తు**

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి
వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్
సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి । తన్మామవతు
తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి శ్రీసౌభాగ్యలక్ష్మ్యుపనిషత్సమాప్తః**